
KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
|---|---|---|
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16

మళ్ల విజయ ప్రసాద్

# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఈడబ్ల్యూఐడిసి) ఛైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగి తీరు అబ్బుర పరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది

(విశాఖపట్నం - మనసులో మాట) : మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్ల్యుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో



## ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో చైతన్యం

- విభిన్న కార్యక్రమాన్ని రూపొందించడం ద్వారా, చంద్రబాబు, లోకేశ్ లు ప్రజా ప్రతినిధుల్ని, పార్టీశ్రేణుల్ని ప్రజలకు చేరువ చేశారు
- కూటమి ప్రభుత్వ తిరుగులేని విజయాలు.. సంక్షేమ పథకాల్ని ప్రజలు గుర్తించాలి
- ఇంటింటికీ తెలుగుదేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి
- పట్టణంలోని 12, 17, 18, 25 వ వార్డుల ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి

2



## కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో అంబరాన్నంటిన 'ఫ్రెషర్స్ డే' సంబరాలు

- వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి అత్యంత పవిత్రమైనది: ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు
- నర్సింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు: ఎం.ఏ.ఎం విద్యాసంస్థల ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు

6





# రోగులకు తక్షణ వైద్య సేవలు అందించాలి

- వైద్యశాల విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు
- శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**చీరాల ఆగస్టు 25 ( మనసులో మాట )**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హాస్పటల్ వైద్యులకు సూచించారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంలో మాట్లాడారు. ఆసుపత్రిలోని పలు విభాగాలతో పాటు అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించడం జరిగింది. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. క్రిటికల్ కేర్ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అత్యవసర వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈనాటి తనిఖీలలో ఎమ్మెల్యే కలెక్టర్ తో పాటు స్థానిక కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.





# ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రభుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో చైతన్యం

- ఇంటింటికీ తెలుగుదేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి
- పట్టణంలోని 12, 17, 18, 25 వ వార్డుల ప్రజలతో మమేకమైన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట**

ప్రజా ప్రతినిధులు ప్రజల్ని నేరుగా కలిసి, వారి ఆలోచనలు, అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునేలా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, మంత్రి నారాలోకేశ్ లు ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమమే ఇంటింటికీ తెలుగుదేశమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ప్రభుత్వ విజయాలు పథకాలపై ప్రజల్లో మంచి అవగాహన, చైతన్యం ఏర్పడ్డాయన్నారు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 12, 17, 18, 25 వార్డుల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు.. సాధించిన అభివృద్ధిని ప్రత్తిపాటి స్వయంగా ప్రజలకు వివరించారు. ప్రభుత్వ ప్రచార కరపత్రాలను ప్రజలకు అందించిన ప్రత్తిపాటి ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. పట్టణాభివృద్ధిలో రాజీలేదని, మౌలిక వసతుల కల్పన. సమస్యల పరిష్కారంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి ఆయా వార్డుల్లో ప్రజలను, పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**ఇంటింటికీ తెలుగుదేశంతో చంద్రబాబు మరో ఘనత సాధించారు**

ఇంటింటికీ తెలుగుదేశం ద్వారా ప్రజా నాయకుడు చంద్రబాబు మరో ఘనత సాధించారని, ప్రజలతో తనకున్న సత్సంబంధాలు, తనపై వారికున్న నమ్మకాన్ని మరింత మెరుగుపరుచుకొని గొప్ప విజయం సాధించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పాలనా వ్యవస్థల్ని సామాన్యులకు దగ్గర చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ విభిన్నంగానే వ్యవహరిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గతంలో ఆయన ప్రవేశపెట్టిన జన్మభూమి, ప్రజలవద్దకు పాలన కార్యక్రమాలూ ప్రజల మనసులు గెలిచాయన్నారు. కూటమి ప్రభుత్వ తిరుగులేని సంక్షేమ పథకాలు.. రెండేళ్లలో సాధించిన విజయాల్ని ప్రజలు గుర్తించాలని, స్థానిక ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికల్లో 1గెలుపు కోసం ప్రజల్ని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న వైసీపీ నేతలకు సరైన సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి పట్టణవాసులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివ రావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, టీడీపీ నాయకులు సయ్యద్ వహాబ్, పిల్లి లెనిన్, గెరా రాము, షేక్ మౌలాలి, వడ్డని చంద్రశేఖర్, గట్టుపల్లి మాణిక్యాలరావు, అరెకట్ల కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, కొండా శ్రీను, మచ్చా వెంకటేశ్వర్లు, నక్క నరసింహారావు, అన్నలదాసు నాగబాబు, మాధవ సింగ్, పూర్ణ సింగ్, రవి, అనిత భాయి, వనిత భాయి, బాలాజీ సింగ్, ఉదయ్ శంకర్ సింగ్, టీడీపీ నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లా ఆరోపణలు అర్థరహితం

- జీడిసిసి చైర్మన్ మక్కెన
- బొల్లా పద్ధతి మార్చుకో ఆత్మ విమర్శలు చేసుకో
- జీడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన సలహా



**వినుకొండ- ఆగస్టు 25, ( మనసులో మాట )**

వినుకొండ పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని సర్వ నాశనం చేసిన బొల్లా బ్రహ్మనాయుడు తగుదు నమ్మ అంటూ ఎదుటి వారిపై నిందలు వేయడం సిగ్గుచేటని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. తప్పులు, అక్రమాలుఅన్ని ఆయనే చేస్తూ వాటిని కప్పిపుచ్చుకునేందు కోసం ఇతరులపై నిందలు వేయటం బొల్లా బ్రహ్మనాయుడు కు వెన్నతో పెట్టిన విద్య అని మక్కెన అన్నారు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల దగ్గర,డాలర్ సిటీ దగ్గర,వెల్లటూరు రోడ్డు నందు ఇలా అనేక చోట్ల నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్లు వేసి కోట్లు కూడబెట్టిన బొల్లా బ్రహ్మనాయుడు అవి చాల వన్నట్లు పక్క రాష్ట్రం తెలంగాణలో కూడా భూకబ్జా నేరాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లడం ఆయన పతనానికి నిదర్శనం అని మక్కెన మల్లికార్జునరావు అన్నారు. బోల్లాకు రైతుల గూర్చి మాట్లాడే అర్హత లేదని, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామ్ లోనే సొంత పార్టీకి చెందిన రైతు నరేంద్ర పై చెప్పుతో దాడి చేసి అక్రమ కేసులు బనయించిన బొల్లా నేడు రైతుల గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది అని మక్కెన ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని వెన్నుపోటు ప్రభుత్వం అంటూ బోల్లా మాట్లాడటం అభ్యంతరమన్నారు. బొల్లా జీవితమే వెన్నుపోట్ల తో సాగిందని మక్కెన ఎద్దేవా చేశారు. నమ్మకంతో వ్యాపార భాగస్వామిగా ఉన్న నాగేశ్వరావు లాంటి ఎంతోమంది బొల్లా బ్రహ్మనాయుడు మోసాలకు గురి యై చనిపోయారనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. అలాగే అనేకమంది వ్యాపారస్తులను బొల్లా తన స్వార్థం కోసం నట్టేట ముంచి వారి మృతికి కారకుడు అయ్యాడని మక్కెన ఆరోపించారు. తెలంగాణలో అక్రమ కబ్జా కేసులలో జైలు జీవితం అనుభవించిన బొల్లా విడుదలై ఊరేగింపుగా రావడం సిగ్గు మాలిన చర్య గా మక్కెన అభి వర్ణించారు బొల్లా కొనుగోలు చేసిన భూములన్నిటిలో పూర్తిస్థాయి అక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా మొక్కిన మల్లికార్జునరావు ఆరోపించారు. దమ్ముంటే బొల్లా బ్రహ్మనాయుడు వాటిని నిరూపించుకోవాలని మక్కెన సవాల్ విసిరారు ఇన్ని నేరాలు చేసిన బొల్లా బ్రహ్మనాయుడు ఏమాత్రం ఆత్మ విమర్శ లేకుండా పరు లపై విమర్శనాస్త్రాలు, నిందలు వేయడం తగదని మల్లికార్జునరావు హెచ్చరించారు. ఆధారాలు లేకుండా నిందలు వేస్తే ఇకపై సహించేది లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని మక్కెన మల్లికార్జున రావు సలహా ఇచ్చారు

# ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**గుంటూరు, ఆగస్టు 25 (మనసులో మాట ):**

ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 16 మండలాలలో 257 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి, బి.సి ముసాయిదా ఓటరు జాబితాను మంగళవారం విడుదల చేయడం జరిగిందని వివరించారు.

సంబంధిత గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటరు జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ లోగా సమర్పించాలని కోరారు.



# జెండర్అవగాహన లింగసమానత్వం

**పెదనందిపాడు ఆగస్టు 25 (మనసులో మాట)**

పెదనందిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గత కొన్ని రోజుల నుండి ఐసిడిఎస్. అధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసినది. ముగింపు సమావేశంలో భాగంగా ,జెండర్ అవగాహన , లింగ సమానత్వం, పిల్లలలో అభ్యాసన స్థాయి మరియు ప్రగతిని తల్లి దండ్రులు కు వివరించటం, పిల్లల లో 5 రకాల అభివృద్ధులను గురించి మరియు గ్రామ స్థాయిలో పిల్లల అభివృద్ధి గురించి. తల్లి దండ్రులు కు గృహ సందర్శన ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ను తెలియ చేయమని ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొని డి ఆర్ పి ఎల్ యు గా వ్యవహరిస్తున్న ఎం డి జరీనా. ఆర్ సునీత. సిహెచ్ గోపి రాజు డి ప్రేమ కుమార్ లు వివరించారు, ఈ శిక్షణ లో మండలంలోని పలు గ్రామాల నుండి హాజరైన అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒక రికొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.

# వైద్య చికిత్సకు ఆర్థిక భరోసా..

- **లోకేష్ చొరవతో రూ.4 లక్షల ఎల్వోసీ మంజూరు,ఆసుపత్రికి వెళ్లి ఎల్వోసీని అందజేసిన నాయకులు**

**మంగళగిరి ఆగస్టు25 మనసులో మాట:**

మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4,00,000 విలువైన ఎల్వోసీని మంగళగిరి 27వ వార్డుకు చెందిన ఇర్ల వాసుదేవరావుకు నాయకులు అందజేశారు. ప్రస్తుతం ఎన్నారై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వాసుదేవరావును ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన నాయకులు, ఎల్వోసీని అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ.. "మంత్రి నారా లోకేష్ చొరవతో అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతోంది. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోంది. వాసుదేవ రావు కుటుంబానికి కూడా రూ.4 లక్షల ఎల్వోసీ మంజూరు కావడం సంతోషకరం. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవాలన్న



దే మంత్రి నారా లోకేష్ లక్ష్యం" అని అన్నారు. ఎల్వోసీ మంజూరుకు సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు చెప్పారు. ఎల్వోసీ ని అందజేసిన వారిలో మంగళగిరి పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి రాయపాటి విజయ్, గజ్జల వెంకట రమణ తదితరులు ఉన్నారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లిం సోదర,
# సోదరీమణులకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు

**మచిలీపట్నం ఆగస్టు 25 (మనసులో మాట ):**

మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ గారి జన్మదినాన్ని స్మరించుకుంటూ జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, మానవతా విలువలు, సమాజ సేవ వంటి గొప్ప సందేశాలను అందిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రవక్త ముహమ్మద్ గారి బోధనలు న్యాయం, సమానత్వం, దయ, సహనం, పరస్పర గౌరవం, శాంతి వంటి విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించడం ద్వారా సమాజంలో ప్రేమ, సోదరభావం మరింత బలపడుతుందని అన్నారు. మిలాద్ ఉన్ నబి పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ప్రతి హృదయంలో శాంతిని నింపాలని, ప్రజల మధ్య పరస్పర విశ్వాసం, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ మత సామరస్యాన్ని, శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు కోరారు.





# తాగునీరు వృథా జారుడు బండగా మారిన రోడ్లు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట**

ఒకవైపు పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు ట్యాంకర్ల నీటి కోసం బిందెలతో ఎదురుచూస్తుంటే, మరోవైపు పైపులైన్ల లీకేజీలతో తాగునీరు నేల తరబడి రోడ్లపాలవుతోంది. స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం ఎదురుగా చైత్ర సెంటర్ కు వెళ్లే చిన్న బజారులో గత కొన్ని నెలలుగా తాగునీటి పైపులైన్ లీకై నిరంతా మురుగు కాలువలు, రోడ్లపై ఏరులై పారుతోంది. నిరంతరం నీరు నిలవడంతో దారిపై నాచు పేరుకు పోయి జారుడు బండగా మారింది.ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు బ్రేకులు వేస్తే అదుపుతప్పి కిందపడి మోకాళ్లకు తీవ్ర గాయాలవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నీరు వృథా అవుతూ, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టి, నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నారు.

# 22వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఫీల్డ్ విజిట్

- **ప్రజల సమస్యలపై ప్రత్యక్ష సమీక్ష**

**చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట**

మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలోపర్యటించి, ప్రాథమిక సౌకర్యాల పరిస్థితిని ఆకస్మికంగా పరిశీలించింది.మాజీ కౌన్సిలర్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు నేతృత్వంలోని బృందంలో శానిటేషన్ సిబ్బంది, ట్యాప్ ఇన్స్పెక్టర్లు పాల్గొని కాలినడకన వార్డంతా తిరిగారు.ఈపర్యటనలో ప్రధానంగా తాగునీటి సరఫరా క్రమబద్ధత, వీధుల పారిశుధ్యం, డ్రైనేజీల నిర్వహణపై దృష్టి సారించారు. కమిషనర్



శ్రీహరి బాబు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ఎలాంటిపరిస్థితుల్లోనూ పారిశుద్ధ్యం విధిలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతిరోజూ కచ్చితమైన శుభ్రత పాటించాలని సూచించారు.ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి, స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువల మూసుకుపోవడం, తాగునీటి ఒత్తిడి లోపం, వీధి దీపాలు మండకపోవడం వంటి సమస్యలపైనివాసితులు విన్నవించగా - వెంటనే స్పందిస్తామని, సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో వ్యవహరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ప్రజల్లో సంతృప్తి నెలకొంది. అనంతరం మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు వార్డు పరిధిలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేసింది.వంటశాలల పరిశుభ్రత,ఆహార పదార్థాల నాణ్యత, రోజువారీ మెనూ ప్రణాళికను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నా క్యాంటీన్ నిర్వాహకులకు పేదలకు అందించే భోజనంనాణ్యమైనదిగా, పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్య ప్రమాణాలు కఠినంగా పాటించాలని కమిషనర్ ఆదేశించారు.





# కంటి సమస్యలపై నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**యడ్లపాడు ఆగస్టు 25**
**మనసులో మాట**

విటమిన్ 'ఎ' మన కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో మరియు కళ్ళను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ 'ఎ' లోపం వల్ల వచ్చే కంటి సమస్యలపై నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని యడ్లపాడు, సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విటమిన్ 'ఎ' లోపం వల్ల కలిగే కంటి సమస్యలు:

రేచీకటి : ఇది విటమిన్ 'ఎ' లోపం వల్ల వచ్చే మొదటి మరియు ముఖ్యమైన సమస్య. దీనివల్ల మసక వెలుతురులో లేదా రాత్రి పూట సరిగ్గా కనిపించదు.

కళ్ళు పొడిబారడం: కళ్ళల్లో తగినంత తేమ లేకపోవడం వల్ల కళ్ళు పొడిబారడం జరుగుతుంది. దీనివల్ల కళ్ళు ఎర్రబడటం, దురద మరియు మంట పుట్టడం జరుగుతుంది.

బిటోట్స్ స్పాట్స్: కంటిలోని తెల్ల గుడ్డుపై తెల్లటి లేదా నురుగు లాంటి మచ్చలు ఏర్పడతాయి.

కార్నియల్ అల్సర్లు: లోపం తీవ్రమైనప్పుడు కంటి ముందు పొర అయిన కార్నియా పై పుండ్లు పడతాయి.

శాశ్వత అంధత్వం: సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే, కార్నియా దెబ్బతిని శాశ్వత అంధత్వం వచ్చే ప్రమాదం ఉంది.

ముందస్తు లక్షణాలు:

రాత్రి పూట చూడటంలో ఇబ్బంది.

కళ్ళు ఎల్లప్పుడూ పొడిగా లేదా అలసటగా అనిపించడం.

కళ్ళలో పదేపదే ఇన్ఫెక్షన్లు రావడం.

విటమిన్ 'ఎ' లభించే ఆహారాలు:

సహజమైన ఆహారం ద్వారా విటమిన్ 'ఎ' ను పుష్కలంగా పొందవచ్చు.

ఆకుకూరలు: పాలకూర, తోటకూర.

పండ్లు: బొప్పాయి, మామిడి, పుచ్చకాయ.

కూరగాయలు: క్యారెట్, గుమ్మడికాయ, చిలకడదుంప.

ఇతరత్రా: గుడ్డు సొన, చేపలు, పాలు మరియు పాల ఉత్పత్తులు.

**నివారణ చర్యలు:**

పైన పేర్కొన్న విటమిన్ 'ఎ' అధికంగా ఉండే ఆహారాన్ని మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

చిన్న పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం రాకుండా చూసుకోవాలి.

కంటి చూపులో ఏవైనా మార్పులు లేదా రేచీకటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు. ఫీడ్ బ్యాక్ ఆధారంగా సరైన సమాధానం ఇచ్చిన విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, ఉపాధ్యక్షులు వై ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంతక్రియలు

**వినుకొండ- ఆగస్టు 25,**
**(మనసులో మాట)**



అనాధ శవానికి అంతక్రియలు జరిపి యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. నూజెండ్ల మండలం అయినవోలు గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి గత ఐదు రోజుల క్రితం గుండె పోటుతో మరణించగా ఆచూకీ కోసం పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి లో ని శవాగారంలో ఉంచారు. మృతుని ఆచూకీ తెలియక పోవటంతో పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు అనాధ శవానికి సాంప్రదాయబద్ధంగా అంతక్రియలు చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు పివి సురేష్ బాబు మాట్లాడుతూ అనాధ శవాలకు అన్నీ తామై ఫౌండేషన్ సభ్యులు అంతక్రియలు చేయడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో అనేక అనాధ శవాలకు ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. ఎవరు దిక్కులేని అనాధ శవాలకు అన్నీ తామై అంతక్రియలు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సభ్యులను ఆయన అభినందించారు.





# ఘనంగా ముగిసిన 120 రోజుల 'జ్ఞానజ్యోతి' శిక్షణా తరగతులు

**నరసరావుపేట, ఆగస్టు 25**
**(మనసులో మాట)::**

అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన 120 రోజుల 'జ్ఞానజ్యోతి' శిక్షణా తరగతులు ఈరోజుతో విజయవంతంగా ముగిశాయి. పూర్వ ప్రాథమిక దశలో పిల్లల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో డిజిటల్ కంటెంట్ ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదలపై వివిధ సందేశాల ద్వారా తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించే విధానాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా చర్చించారు. అలాగే చిన్నారుల్లో సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, పిల్లల సమగ్రాభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యాశాఖ నుంచి డీఆర్పీలు ఇలయ్య, యోగానంద, నాగరాజు పాల్గొనగా, సూపర్‌వైజర్లు వాణి, పార్వతి, జోజ్జిఅమ్మ, గౌసియా, జోష్ణ, తులసితో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# శారద హైస్కూల్ పక్కనే స్మశాన వాటిక వద్ద చెత్త కుప్పలు

- **విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమా?**

**చిలకలూరిపేట ఆగస్టు 25**
**మనసులోమాట**

విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే శారద హైస్కూల్ పక్కనే చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడం తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. పాఠశాల సమీపంలోనే పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రద్దీగా ఉండే పాఠశాల పరిసరాలను చెత్త డంపింగ్ ప్రాంతంగా మార్చడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, పాఠశాల పక్కనే విచ్చలవిడిగా పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకూ చెత్త కుప్పలు పెరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమీపంలో పరిశుభ్రతను కాపాడాల్సిన అధికారులు, అదే ప్రాంతంలో చెత్త పేరుకుపోయే పరిస్థితిని ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఇంత పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయే వరకు అధికారులు ఎందుకు స్పందించలేదని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడంతో పాటు, భవిష్యత్తులో అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల ఆరోగ్యం, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా.. లేక విద్యార్థులు, ప్రజల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా అనేది వేచి చూడాల్సి ఉంది.



## వ్యవసాయ అధికారి కార్యాలయంలో
# సమీక్ష సమావేశం

**మాచర్ల ఆగస్టు : 25 (మనసులో మాట)**

మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. యం. జగ్గారావు గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఈ క్రాప్ బుకింగ్, పంట ఆరోగ్య సంరక్షణ, AP ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి, ఫార్మర్ యాప్ డౌన్లోడ్స్ మరియు ఇతర శాఖ పరమైన అంశాలపై సమీక్ష సమావేశం జరిగినది. సిబ్బంది అందరూ సమయ పాలన పాటించి, విధులు నిర్వహించాలని తెలియచేశారు. రైతులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ. వి. జగదీశ్వర రెడ్డి గారు, మండల వ్యవసాయ అధికారులు వై. పుల్లారెడ్డి, కె.లక్ష్మారెడ్డి గార్లు మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**చిలకలూరిపేటరూరల్ ఆగస్టు 25 మనసులో మాట**

వేలూరుకేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత అధికారం చేపట్టడానికి ముందు కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోయిందని, స్కాములు జరిగాయని చెప్పిన బీజేపీ నేతలు... తాము వస్తే దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మారుస్తామని ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు నాటి కీలక నేతలు ఎం.వెంకయ్య నాయుడు, అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, ప్రమోద్ మహాజన్ తదితరులు టీవీలలో ఇచ్చిన ఉపన్యాసాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని పేర్కొన్నారు. గత 12 ఏళ్ల ఎన్‌డీఏ పాలనలో దేశంలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్థిక వ్యవస్థ తీవ్ర విధ్వంసానికి గురైందని ఆయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వామపక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కోటి 18లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కన్నా

- **బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి**

**సత్తెనపల్లి,ఆగస్టు 25 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 27 నెలల్లోనే 1001 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 52లక్షల 24,751 రూపాయలు కూటమి ప్రభుత్వం అందించింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలియజేశారు. సీఎం సహాయ నిధి బాధితులకు అండగా వుందని,గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయిందని,గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందని, కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని కన్నా తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 61 మంది లబ్ధిదారులకు,48 మంది ఎల్వోసీలకు మంజూరైన ఒక కోటి 18లక్షల 18వేల 881రూపాయల విలువ గల చెక్కులను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ, మండల,గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం త్వరితగతిన అమలు చేయాలి

- **సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ**

**పెదకాకాని, ఆగస్టు25 మనుసులో మాట :**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం ద్వారా అందిస్తున్న ₹2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్రంలో త్వరితగతిన అమల్లోకి తీసుకురావాలని కోరుతూ టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ ఐఏఎస్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అందించే ఈ ప్రోత్సాహక నిధులను రాష్ట్రాలకు కేటాయించే పథకాల్లో విలీనం చేసినందున, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇది విజయవంతంగా అమలు జరుగుతోందని గుర్తుచేశారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీలకు ₹2.50 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారని వివరించారు. మన రాష్ట్రంలో కూడా ఈ పథకానికి సంబంధించి నూతన విధివిధానాలను త్వరగా రూపొందించి, అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, నీట్ ఎక్సలెన్స్ పథకం ద్వారా ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ టిడిపి నాయకుల వినతిపై సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ సానుకూలంగా స్పందించారు. అంబేద్కర్ కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం అమలుకు సంబంధించి నూతన విధానాలను రూపొందించి, ఎస్సీ లబ్ధిదారులకు ఎటువంటి సాంకేతిక లేదా కాలయాపన ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా అమల్లోకి తీసుకొచ్చేందుకు తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు.







# గ్రామస్తుల ఐక్యతతో సొన పోరంబోకు భూమి పరిరక్షణ

**వేటపాలెం ఆగస్టు 25 మనసులో మాట**

మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని జబ్బర్ కాలనీ సచివాలయం-2 పరిధిలో సర్వే నంబర్ 432లో ఉన్న సొన పోరంబోకు భూమిని కొంతమంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు ఏకమై ఆక్రమణలను తొలగించారు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు గ్రామస్తులంతా సంఘటితంగా ముందుకు వచ్చి ఆక్రమణలను అడ్డుకున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కావడం లేదని, అధికారులపై ఆధారపడటం కంటే గ్రామస్తులంతా ఏకమై భూమిని పరిరక్షించుకోవాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. సొన పోరంబోకు భూమిని అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించి, భవిష్యత్తులో ఆక్రమణలకు అవకాశం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మనసులోమాట

# కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో అంబరాన్నంటిన 'ఫ్రెషర్స్ డే' సంబరాలు

- **వైద్యరంగంలో నర్సింగ్ వృత్తి అత్యంత పవిత్రమైనది: ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు**
- **నర్సింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అపార అవకాశాలు: ఎం.ఏ.ఎం విద్యాసంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు**



**నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::**

స్థానిక కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సతీష్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సింగ్ వృత్తికి విశిష్టమైన స్థానం ఉందని, రోగులకు నిస్వార్థంగా అందించే సేవలే నర్సులను ఉన్నత స్థానంలో నిలబెడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావంతో విద్యనభ్యసించి సమాజ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎం.ఏ.ఎం విద్యా సంస్థల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ ప్రాక్టికల్ శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అపారమైన ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యాసంస్థల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని, నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న విద్యార్థినులు భవిష్యత్తులో గ్లోబల్ స్థాయిలో మంచి అవకాశాలు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్. జోష్నా కళాశాల వార్షిక నివేదికను సమర్పించి, విద్యాసంస్థ సాధించిన విజయాలను వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ మరియు సమకాలీన నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీ ఓటర్ లిస్ట్ ను పరిశీలించిన జిల్లా అధికారులు

**పెదకాకాని, ఆగస్టు 25. మనుసులో మాట :**

పెదకాకాని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గుంటూరు జిల్లా పంచాయతీ శాఖ అధికారి బి. నాగ సాయికుమార్ బీసీ ఓటర్ లిస్టును పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి మాట్లాడుతూ బీసీ ఓటర్ లిస్టులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మార్పులు చేర్పుల కోసం పెదకాకాని పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసి మార్పులు చేర్పులు సరిచేసుకోవాల్సిందిగా తెలిపారు. ప్రజలందరూ గమనించి ఆగస్టు నెల 28వ తేదీ లోపు ఎవరైతే మార్పులు చేర్పుల కోసం అర్జీలు ఇచ్చి తమ పేర్లను సరి చేసుకోవలసినదిగా కోరారు. ఈ అర్జీలను పరిశీలించి ఎలక్షన్ కమిషన్కు దృష్టికి తీసుకెళ్లి వాటిని సరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ పెదకాకాని పంచాయతీ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

# పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా పీహెచ్.డీ పట్టా

**పెదనందిపాడు ఆగస్టు 25 (మనుసులో మాట)**

పెదనందిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ లాయర్ మరియు నోటరీ డాక్టర్.నిమ్మగడ్డ వెంకట సుబ్బారావు, గోపీ చెల్లెలు డాక్టర్. నిమ్మగడ్డ రాజ్యలక్ష్మి విశాఖపట్నంలోని ప్రతిష్ఠాత్మక గీతం డీమ్డ్ యూనివర్సిటీ నుండి పీహెచ్.డీ పట్టాను సాధించారు. ఈ సందర్భంగా ఆమెను విశాఖపట్నంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మన గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా పి హెచ్ డి పట్టాను అందుకున్నారు. నరసరావుపేట మండలం పెట్లూరు వారి పాలెం ఏ.ఎమ్ రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల అధ్యవకురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. రాజ్యలక్ష్మి, ' ఫార్మాసూటికల్ ఎనాలసిస్ విభాగంలో పి.హెచ్.డి పట్టా' అందుకున్నారు. వారి పరిశోధనకు మార్గదర్శకులుగా డాక్టర్. గుమ్మడి సౌజన్య




వ్యవహరించినారు . పీహెచ్డీ పట్టా సాధించిన సందర్భంగా డాక్టర్. నిమ్మగడ్డ రాజ్యలక్ష్మి కి కళాశాల యాజమాన్యం . బంధువులు. శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రముఖ సామాజిక వేత్త, రోడ్ సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షుడు మజ్జి అప్పారావుకు డాక్టరేట్ ప్రదానం

**నరసరావుపేట ఆగస్టు 25 (మనుసులో మాట)::**

సమాజ హితం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న విజయనగరం జిల్లా రోడ్ సేఫ్టీ ఎన్జీవో ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు విశేష సేవలకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సమాజానికి అందించిన విస్తృత సేవలను గుర్తించి, 'డె స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ' మరియు 'చేయూత ఫౌండేషన్' సంయుక్తంగా ఆయనకు ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేశాయి. విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ డాక్టరేట్ అవార్డును ఘనంగా అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను కాపాడే 'గోల్డెన్ అవర్' ప్రాధాన్యతను వివరిస్తూ వివిధ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడంలో మజ్జి అప్పారావు గారు నిరంతరం కృషి చేశారు. ఈ సందర్భంగా డా.మజ్జి అప్పారావు ని పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఆయనను అభినందించిన వారిలో తూర్పు కాపు నాయకులు గొర్లె శ్రీనివాస నాయుడు, లోగిస గణేష్, ఎల్. ఈశ్వరరావు, ఎస్ఐ బి. కామేశ్వరరావు మరియు విజయనగరం జిల్లా తూర్పు కాపు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు.

# స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని యూటీఎఫ్ నిరసన

**నరసరావుపేట, ఆగస్టు 25 (మనుసులో మాట)::**




స్పెషల్ టెట్‌లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలని ముందుగానే ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఎలాంటి మార్పులు చేయకుండా నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లోని డీఈఓ కార్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డీఈఓ పీవీజే రామారావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 23(1) ను సవరించి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ టెట్‌లో పాస్ మార్కులను అందరికీ 40 శాతానికి తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుల వారీగా పరీక్షలు నిర్వహించేలా విధానాన్ని మార్చడంతో పాటు, సిలబస్ లోనూ తగిన మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ విధానానికి బదులుగా ఆఫ్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు పి.ప్రేమ్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్. సుందరరావు, జిల్లా కార్యదర్శి ఎం. రామాంజనేయులు,జిల్లా సౌహార్ద ప్రతినిధి టి. వెంకటేశ్వర్లు తదితరులతో పాటు వివిధ మండలాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగింపు

**యడ్లపాడు ఆగస్టు 25**
**మనసులో మాట**

వంకాయలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే వెంకటరమణ, వి అరుణ ఆధ్వర్యంలో, డిఆర్ పి ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎన్ ఉదయ్ కుమార్, పి ఆర్ వి దుర్గాంబ, శిక్షణలో ఆరు రోజులపాటు నిర్వహించిన జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ద్వారా చిన్నారుల సమగ్ర వికాసానికి అవసరమైన అనేక అంశాలను బోధించారు.

**ఈ శిక్షణలో ప్రధానంగా బోధించిన అంశాలు:**

ఆటపాటల ద్వారా బోధన: చిన్నారులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటలు, పాటలు, కథలు, మరియు చిత్రలేఖనం ద్వారా విషయాలను సులభంగా నేర్పించే పద్ధతులు.

**ప్రాథమిక విద్య**

ప్రాథమిక స్థాయి అక్షర జ్ఞానం, అంకెలు, మరియు భాషా నైపుణ్యాలను పెంపొందించడం.

**మేధో, శారీరక వికాసం**



చిన్నారుల ఆలోచనా శక్తిని పెంచడం, యోగా మరియు ఆటల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం.

**ఆరోగ్యం - పోషకాహారం:**

పిల్లల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పౌష్టికాహారం అందించే విధానాలపై అవగాహన.

**సామాజిక, మానసిక వికాసం:**

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, తోటి పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండేలా చేయడం, మరియు వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడం.

**ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంరక్షణ:**

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించడం, వారిని ఇతర పిల్లలతో సమానంగా గౌరవిస్తూ ప్రత్యేక శ్రద్ధతో విద్యను అందించడం.

**సృజనాత్మకత పెంపు**

పిల్లల్లో కళలు, నృత్యం, మరియు ఇతర సృజనాత్మక అంశాలను వెలికితీసే విధానాలు. డి ఆర్ పి ఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉదయ్ కుమార్, దుర్గాంబ మాట్లాడుతూ చిన్నారుల్లో కనిపించే వివిధ రకాల వైకల్యాలను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. అంధత్వం, తక్కువ దృష్టి, వినికిడి లోపం, భాషా లోపం, శారీరక వైకల్యం, బుద్ధిమాంద్యం, అభ్యసన వైకల్యం, మస్తిష్క పక్షవాతం, ఆటిజం, బహుళ వైకల్యం, కుష్టు వ్యాధి, మరుగుజ్జుతనం, దీర్ఘకాలిక నరాల సమస్యలు, కండరాల క్షీణత, బహుళ నాడీ బలహీనత, మానసిక రుగ్మతలు, యాసిడ్ దాడి బాధితుల్లో ఏర్పడే వైకల్యాలు, తలసేమియా, రక్తం గడ్డకట్టని స్థితి, రక్తహీనత తదితర సమస్యలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్న పిల్లలను గుర్తించిన వెంటనే భవిత కేంద్రాలకు పంపించేందుకు అంగన్వాడీ వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గౌరవించాలని, ఇతర పిల్లలతో సమానంగా వారికి విద్య, సంరక్షణ అందించాలనే అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రాలను ఆహ్లాదకరంగా నిర్వహించాలి

**వినుకొండ- ఆగస్టు 25,h**
**(మనసులో మాట)**

పిల్లల శారీరక మానసిక భావోద్వేగా అంశాలపై అంగన్వాడీ ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిడిపిఓ ఈపూరు వాణి సూచించారు ఈపూరు మండలంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా లింగ నిర్ధారణ డిజిటల్ కంటెంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ వాణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యక్రమాలలో తరచూ తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేస్తూ పిల్లల అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తూ పిల్లలకు ఆరోగ్యకరమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో వారి అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఉందని సిడిపిఓ వాణి సూచించారు శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలలో తప్పనిసరిగా అమలు పరచాలని ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు

## ఈ నెల 31న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

- భారీ బహిరంగ సభా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత.
- 5 కి.మీ. పొలాల్లో పర్యటించి పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఉన్నతాధికారులు.
- ఫీడర్ కెనాల్, క్రషర్ గేట్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం.

**మార్కాపురం ఆగష్టు 25,(మనసులో మాట)**



ఈ నెల 31వ తేదీన గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెలిగొండ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయనున్న శుభసందర్భంగా, దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ముఖ్యమంత్రి గారి పర్యటన మరియు బహిరంగ సభా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత గురువారం పరిశీలించారు.ముఖ్యమంత్రి బహిరంగ సభా స్థలాన్ని, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.పార్కింగ్ స్థలాలకు సంబంధించిన సరైన ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా పొలాల గుండా సుమారు 5 కిలోమీటర్ల మేర పర్యటించారు.ప్రస్తుతం చివరి దశలో ఉన్న ఫీడర్ కెనాల్ పనులను, క్రషర్ గేట్ల బిగింపు ప్రక్రియను అత్యంత వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించిన వేదిక, విఐపి/సాధారణ ప్రజల గ్యాలరీలు, తాగునీరు, పారిశుధ్యం తదితర పనులను తక్షణమే ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి ఎరిక్షన్ బాబు, వెలుగొండ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అబుతాలిం తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పెదకాకాని, ఆగస్టు25.**
**మనుసులో మాట :**




పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి )జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి.రంగారెడ్డి లు మాట్లాడుతూ . జాతీయ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపుమేరకు సెప్టెంబర్ 1వ తేదీ నాడు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించబడుతుందని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాక మునుపు నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తామని, విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తెస్తామని కేంద్ర స్విచ్ బ్యాంకు లోని నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి మనిషికి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి రైతుల ఆదుకుంటామని నమ్మించి గద్దెనెక్కి 12 సంవత్సరములు నిండినప్పటికీ ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమైతే పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వటంతో పాటు గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి రెండు సంవత్సరాల్లో గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం జరగలేదు అన్నారు, నిరుద్యోగ భృతి అమలు చేస్తామని ప్రతి మహిళకు 1500 రూపాయలు నెలనెలా చెల్లిస్తామని నమ్మించి గద్దె నెక్కటం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ 33% అమలు చేయాలని దళితులు, ఆదివాసీలపై దాడులను అరికట్టాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం, ఇవ్వడంతోపాటు ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. దేశంలో మార్పు లేకుంటే విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగదన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కనుక సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే భారీ ర్యాలీ, ధర్నాకు పొన్నూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, కార్మికులు, రైతులు, యువజనులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న గుంటూరు మల్లయ్య లింగమంలో సిపిఐ రైతు కార్మిక నాయకులు కామ్రేడ్ ఆలా నాగేశ్వరావు . శాంతి స్నేహ సంఘం నాయకులు పి ఆర్ ప్రకాష్ రావు అరసం నేత విశాలాంధ్ర పబ్లిక్ సింగ్ హౌస్ పూర్వ సంపాదకులు ఏటుకూరి ప్రసాద్ గార్ల సంస్మరణ సభ సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గంలోని పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు మలబంటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కార్పొరేట్ విద్య విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఒంగోలులో రూ. 4 కోట్ల 40 లక్షలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మాణం
- ఉత్తర్వులు జారీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డిఎస్ బీవీ స్వామి కృతజ్ఞతలు

**ఒంగోలు ఆగస్టు 25, (మనసులో మాట)**



ఒంగోలులో రూ. 4 కోట్ల 40 లక్షలతో డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలు నిర్మాణం కోసం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఒంగోలులోని యువ భవన్ స్థలంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... పేదల విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. 2014 19 లో టీడీపీ ప్రభుత్వం ఒంగోలులో యువ భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తే.. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేసిందన్నారు. నేడు ఆ సైట్ లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఒంగోలులో ఈ ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు స్కిల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే రూ. 100 కోట్లతో పలు భవనాలు నిర్మించినట్టు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఐఐటీ, నీట్, ఎక్సలెన్సీ సెంటర్లను ఈ నెలలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన ప్రతిపాటి

**యడ్లపాడు ఆగస్టు 25 మనసులో మాట**

మండలం లోని బోయపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాన్ సాహెబ్ సతీమణి షాబిరాబీ మరణించడం జరిగింది, ఈ విషయం తెలుసుకొని బోయపాలెం గ్రామంలోని వారి స్వగృహం నందు ఉంచిన పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. కారుచోల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ కరీముల్లా గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. తుర్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలినేని సుబ్బారావు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. చెంగిజ్ ఖాన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ కోటేశ్వరరావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకొని గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఉంచిన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి వెంట వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# విద్యుత్ స్తంభాన్ని సరిచేయండి మహాప్రభో

- ప్రమాదం జరిగేదాకా పట్టించుకోరా?

**చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట**

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ నందు నివాస గృహం పైకి విద్యుత్ స్థంభం వాలు తున్నదని ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని దీనిని పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని బీసీ ఐఖ్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షలు ఆదిమూలం గురుస్వామి పలుమార్లు ఏ ఇ కి విన్నయించి నప్పటికి అధికారులు ఎ విధమైన చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్థంభను సరిచేయాలని కాలనీవాసులు శివ, అన్నపూర్ణ,పావని,సుభాని,నాగరాజు, అంజి కోరుతున్నారు.







# పురపాలక సంఘంలో మూడు గ్రామాల విలీనం రద్దు

- ఏపీ హైకోర్టు తీర్పు

**చిలకలూరిపేట ఆగస్టు 25 మనసులోమాట**

మున్సిపాలిటీలో పసుమర్రు, గణపవరం, మానుకొండవారిపాలెం గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ 2020లో ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన జీవో ఎంఎస్ నం. 83, జీవో ఎంఎస్ నం. 260లను రద్దు చేస్తూ న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్.ఎన్ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామసభల నిర్వహణకు సంబంధించి కనీసం 48 గంటల ముందు దండోరా/నోటీసు ఇవ్వాలనే నిబంధనను పాటించలేదని, సమర్పించిన తీర్మాన పత్రాల్లో తేడాలు, దిద్దుబాట్లు ఉన్నాయని న్యాయస్థానం స్పష్టం చేసింది. సరైన చట్టబద్ధ ప్రక్రియను అనుసరించకుండా చేసిన విలీనం చెల్లదని పేర్కొంటూ దాఖలైన రిట్ పిటిషన్ (డబ్ల్యూ పి నే. 19692/2020) ను హైకోర్టు ఆమోదించింది. అదే సమయంలో, ఈ గ్రామాలను మున్సిపాలిటీ నుంచి తిరిగి వేరుచేసి (డీమెర్జర్) పంచాయతీలుగా కొనసాగించేందుకు అధికారులు అనుసరించిన ప్రక్రియను సమర్థిస్తూ, అందుకు వ్యతిరేకంగా దాఖలైన మరో పిటిషన్ ( డబ్ల్యూ పి నే. 7523/2026) ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో ఆయా గ్రామాలు తిరిగి గ్రామ పంచాయతీలుగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

# మంగళగిరిలో మోడల్ రైతు బజార్‌కు శంకుస్థాపన

- శంకుస్థాపనకు హాజరుకానున్న మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్

**మంగళగిరి ఆగష్టు 25 (మనసులో మాట ):**



మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయనున్న మోడల్ రైతు బజార్‌కు ఈ నెల 27న శంకుస్థాపన చేయనున్నారు. మంగళగిరి టౌన్‌లోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ఈ కార్యక్రమానికి హాజరై మోడల్ రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

**రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు**

మంగళగిరి ప్రాంతంలోని రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే మోడల్ రైతు బజార్ ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ పొందేందుకు ఈ బజార్ ఉపయోగపడనుంది. స్థానిక రైతులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళిక రూపొందించారు.

# చంపేయకండిరా...!

- **అక్షరాలకు రక్తపు మరకలు అంటించకండిరా...**
- **"ఆచార్య దేవో భవ" అన్న నానుడిని బ్రతకనివ్వండిరా!**

**గుంటూరు ఆగష్టు 25 (మనసులో మాట )::**

"ఒరేయ్!" అని పిలుస్తాం... అది మీపై ఉన్న చనువు. మీలో మా పిల్లలను చూసుకుంటాం. మీ తల్లిదండ్రులు మీకు జన్మనిస్తే, ఆ జన్మకు అర్థం, పరమార్థం తెలియజేసే బాధ్యత మాది. సమాజంలో మీకో స్థితిని, స్థాయిని కల్పించేది మేమే. మీ జీవితానికి దిక్సూచి, మీ ఆలోచనలకు అంకురం వేసేది మేమే.

అ.. ఆ..లతో బీజం వేసి, ఆలోచన అనే అద్భుతాన్ని సృష్టించేది గురువే. మీ ఉన్నతిని, మీ విజయాన్ని, మీ పదోన్నతిని చూసి తల్లిదండ్రుల తర్వాత అంతగా మురిసిపోయేది కూడా గురువే.

మీ అమ్మానాన్నల ప్రతిరూపాన్ని మాలో చూసుకోండి. మీ బాగు కోసమే కొన్నిసార్లు మందలిస్తాం. ఇంటికి వెళ్లాక మీ గురించి ఆలోచిస్తూ బాధపడతాం. తప్పు చేస్తే శిక్షిస్తాం.. కానీ ఆ శిక్ష వెనుక కూడా మీ భవిష్యత్తు బాగుండాలన్న ఆవేదనే ఉంటుంది.

మీరు ఒక్కసారి గౌరవంగా నమస్కరిస్తే మేము పులకించిపోతాం. "సార్.. సార్", "మేడం.. మేడం" అంటూ ప్రేమగా పిలిస్తే మా పిల్లలే అనుకుంటాం. మీ భవిష్యత్తు కోసం ఎన్నో మార్గాలు చూపిస్తాం. కానీ... మీ జీవితాన్ని తప్పుదోవ పట్టించే మార్గాలు కూడా పెరుగుతున్నాయి.

అందులో సెల్‌ఫోన్ ఒకటి.

వాట్సాప్ సందేశాలు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా వేదికలు... ఇవన్నీ జ్ఞానాన్ని అందించే సాధనాలే. అయితే వాటిని విచక్షణ లేకుండా ఉపయోగిస్తే అదే సాంకేతికత ప్రమాదకరంగా మారుతుంది. అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లో జ్ఞానం ఉంది... అజ్ఞానం కూడా ఉంది. మంచి ఉంది... చెడు కూడా ఉంది. ఏది తీసుకోవాలన్నది మన విచక్షణపై ఆధారపడి ఉంటుంది. చూసిన ప్రతిదాన్ని అనుకరించే వయసులో ఉన్న యువత మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను ప్రభావితం చేయకూడదు. హింస, నేరాలు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలు, విచ్చలవిడి వినోదానికి బానిసత్వం... ఇవన్నీ యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉంది.

**గురువును శత్రువుగా చూడకండి**

గురువు మందలిస్తే అది ద్వేషంతో కాదు. విద్యార్థి జీవితంలో మంచి మార్పు రావాలనే ఆప్యాయతతో. తప్పు చేస్తే ప్రశ్నిస్తాం. క్రమశిక్షణ నేర్పుతాం. కానీ ఆ ప్రతి చర్య వెనుక మీ భవిష్యత్తుపై బాధ్యత ఉంటుంది.

దైవ సమానులైన గురువులను హింసించకండి. మానవత్వానికి మచ్చ తీసుకురాకండి. అక్షరాలకు రక్తపు మరకలు అంటించకండి. బతుకుదెరువు కోసం బతుకుతున్న ఉపాధ్యాయులను గౌరవించండి. మీకు విద్యను అందించి, మీ భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువుల విలువను గుర్తించండి.

అక్షరాన్ని చంపకండి...
అజ్ఞానాన్ని పెంచకండి...
ఆవేశానికి బానిసలు కాకండి...
హింసకు దూరంగా ఉండండి...

"ఆచార్య దేవో భవ" అన్న గొప్ప నానుడిని కేవలం మాటగా కాకుండా మన జీవితాల్లో నిలబెట్టుకుందాం.

గురువును గౌరవిద్దాం...
అక్షరాన్ని గౌరవిద్దాం...
మానవత్వాన్ని కాపాడుకుందాం.



— కె. ప్రసాదరావు
ప్రిన్సిపాల్





# రెండేళ్ళ నమ్మకం సంక్షేమం,అభివృద్ధి కన్నా ఇంటింటి ప్రచారం

- **ఫణిదం,లక్ష్మీపురం గ్రామాల్లో 68లక్షల నూతన భవనాలను ప్రారంభించిన కన్నా**

**సత్తెనపల్లి ,ఆగస్టు 25 (మనసులో మాట):**

సత్తెనపల్లి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామం,ఫణిదం గ్రామాల్లో, సత్తెనపల్లి పట్టణం 2వ వార్డు నందు జరిగిన 2ఏళ్ల నమ్మకం సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో 32లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం,ఫణిదం గ్రామంలో 36లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన కన్నా కూటమి నాయకులు, కార్యకర్తలు ,నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను శాసన సభ్యులు కన్నా వివరించారు.ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చేందుతుందని, ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించగలుగుతున్నామని,కూటమి నాయకులు అందరూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని శాసన సభ్యులు కన్నా సూచించారు. గత ప్రభుత్వంలో ప్రచార పిచ్చితో జగన్ తన ఫోటోలు ముద్రించుకున్నాడని, గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థని జగన్ నాశనం చేసారని, రాజధానిపై 2019 ఎన్నికల్లో ప్రజలను జగన్ మోసం చేశారని,మూడు రాజధానులంటూ ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని,గెలిస్తే రాజధానిపై ఒక మాట, ఓడితే ఒక మాట జగన్ వైఖరి అని, జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాజధాని కలలు సాకారం అవుతాయని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని కన్నా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ, వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పొట్లూరులో పోలీసుల కార్డన్ సెర్చ్.. 52 బైకులు స్వాధీనం

**శావల్యాపురం --ఆగస్టు 25, (మనసులో మాట )**

పల్నాడు జిల్లా శావల్యపురం మండలం పొట్లూరు గ్రామంలో నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం 100 మందికి పైగా పోలీసులతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 52 బైకులు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజలు ఎన్నికల సమయంలో ఎటువంటి అల్లర్లకు ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు అలాగే యువకులు స్మార్ట్ ఫోన్ల ద్వారా సందేశాలను పంపించి క్రమంలో రాజకీయ లేదా వ్యక్తిగత ద్వేషాలను కలిగించే విధంగా సమాచారం బదిలీ చేయరాదని అన్నారు అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలకు



యువతరం దూరంగా ఉండాలన్నారు వాహనాలు నడిపే వ్యక్తులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని డిఎస్పి కోరారు ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ, శవల్యపురం మండల ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేడు నాగార్జునసాగర్ నుంచి తాగునీటి విడుదల

- **ఉదయం 10 గంటలకు 2,000 క్యూసెక్కుల నీరు విడుదల**
- **కాలువల్లోకి ఎవరూ దిగవద్దు.. అధికారుల నిరంతర పెట్రోలింగ్**

**నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::**

నాగార్జునసాగర్ జలాశయం నుండి బుధవారం ఉదయం 10:00 గంటలకు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నందున, పల్నాడు జిల్లాలోని కాలువ పరివాహక గ్రామాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ మరియు పంచాయతీ అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. విడుదల చేస్తున్న నీటిని గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపేందుకు మాత్రమే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు అవసరాలకు మళ్లించరాదని స్పష్టం చేశారు. నీటి చౌర్యం జరగకుండా రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవో, వీఆర్వో సిబ్బంది కాలువల వెంబడి నిరంతరం గస్తీ (పెట్రోలింగ్) నిర్వహించాలని ఆదేశించారు. కాలువల్లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు, ఈత కోసం పిల్లలు ఎవరూ కాలువల్లోకి దిగకుండా, పశువులను వదలకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని జేసీ సూచించారు.



మనసులోమాట

# చదలవాడలో ఫైవ్ స్టార్ హోటల్....

- **ఈనెల 28న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా భూమి పూజ...**
- **భూమి పూజలో పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు**
- **రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ వెల్లడి**

**ఒంగోలు ఆగస్టు 25, (మనసులో మాట)**



సంతనూతలపాడు నియోజకవర్గం లోని నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని చతుర్వాటికలో ఈ వెల 28వ తేదీన ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాడిసన్ ఫైవ్ స్టార్' హోటల్ భూమి పూజ మహోత్సవం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా అట్టహాసంగా నిర్వహిస్తు న్నట్లు రవిశంకర్ గ్రూప్స్ అధినేత కంది రవిశంకర్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలులోని రవి ప్రియా మాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేశారు. ఏపిలోనే తొలి ప్రాజెక్టుగా చదలవాడలో రాడిసన్ ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రతిష్టాతన ప్రాజెక్టుకు ఈనెల 28వ తేదీన రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేతుల మీదగా భూమి పూజ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రవిశంకర్ గ్రూప్స్ నేతృత్వంలో మరో కొత్త ప్రాజెక్టుకు అంకురార్పణ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూమి పూజ మహోత్సవానికి మంత్రి నారా లోకేష్ తో పాటు మంత్రులు, ఎంపిలు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నేతలు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ హోటల్ మొత్తం 151 ప్రీమియం రూములు ఉంటాయన్నారు. సుమారు 2 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో ఆధునిక ప్రమాణాలతో అనుగుణంగా హోటల్ను నిర్మించనున్నారు. 1,250 కెడబ్ల్యు సోలార్ పవర్ సిస్టంను ఏర్పాటు చేయనున్నారు. సుమారు 600 మంది కూర్చునే విధంగా కాన్ఫిరెన్స్ హాల్, రెస్టారెంట్స్, డిన్నర్ సౌకర్యాలు, స్విమ్మింగ్ పూల్స్, సోషల్ ఈవెంట్స్ కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ఈ హోటల్ చీరాల, బాపట్ల, కనపర్తి, సూర్యలంక వంటి ముఖ్యమైన తీర ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలకు సమీపంలో ఉంది. అలాగే గుంటూరు హైవేకు సుమారు 7 కి.మీ ,నెల్లూరు హైవేకు సుమారు 7 కి.మీ దూరంలో ఉండటంతో ఒంగోలు, పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సులభమైన రవాణా సౌకర్యం ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 250 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. అదే విధంగా హోటల్కు అనుబంధంగా పని చేసే సప్లయిర్స్, కాంట్రాక్టర్లు, రవాణా, ఇతర సర్వీస్ల ద్వారా పరోక్ష ఉ పాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫైవ్ స్టార్ హోటల్ ఇక్కడ నిర్మించడంతో సమీప గ్రామాలు, ప్రాంతాలతో పాటు సముద్ర తీర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. చీరాల, బాపట్ల, సూర్యలంక లాంటి తీర ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా ఈ హోటల్ సమీప అందుబాటులో ఉంటుందన్నారు. ఇలాంటి ప్రాజెక్టు ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు సమీపంలో ఏర్పాటుకు అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రవి శంకర్ పేర్కొన్నారు. అందరి ఆశీస్సులతో ఈ ప్రాజెక్టు ప్రతిష్టాత్మంగా భవన నిర్మాణ పనులు పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుంకర సాయిబాబా, రాంబాబు, ముత్యాల కళ్యాణ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ గా కొర్నె శ్రీనివాసరావు

- **ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా.**

**సత్తెనపల్లి రూరల్,ఆగస్టు 25(మనసులో మాట):**

సత్తెనపల్లి రూరల్ ఫణిదం గ్రామంలో ఫణిదం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్) ఛైర్మన్,మెంబర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.టీడీపీ నాయకులు, కార్యకర్తల నడుమ ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ గా కొర్నె శ్రీనివాసరావు, మెంబర్లుగా దేవరపల్లి సునీత, యర్రగుంట్ల వెంకటేశ్వరావుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ "గ్రామీణ అభివృద్ధిలో కో ఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని ,కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని,సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని, సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన



సేవలు అందించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఫణిదం పీఏసీఎస్ ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన కొర్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫణిదం పీఏసీఎస్ పరిధిలోని రైతులకు అండగా వుంటానని,సొసైటీని అభివృద్ధి పథంలో నడుపుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, మండల,పట్టణ,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం


**దాచేపల్లి, అగస్టు 25 (మనసులో మాట ):**

పునాది అభ్యాసనం పెంపొందించే దానిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర శిశు, మహిళా సంక్షేమ శాఖ, విద్యా శాఖ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు రెండు విడతలుగా ఆరు రోజుల పాటు దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా గురజాల సిడిపిఓ ఆపరంజి జ్యోత్స్న మాట్లాడుతు పునాది అభ్యసన అభివృద్ధి కి సంబందించి ఈ నెల 11,12,13తేదీలు, రెండవ విడతగా 22,24,25 తేదీలలో మొత్తం ఆరు రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. విద్యా శాఖ కె ఆర్ పి, డి ఆర్ పి లు కోటేశ్వరరావు, నందకిషోర్ లు అంగన్వాడీ కార్యకర్తలకు క్లాసులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ సూపర్ వైజర్ లు వరలక్ష్మి, శ్రీ లత, అరుణ శ్రీ లు పర్యవేక్షించారు. దాచేపల్లి ఎంఇవో 2 పినాకపాణి ముఖ్య అతిధిగా హాజరై అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పై సూచనలు చేశారు.

# ఈ నెల 29న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 25 (మనసులో మాట)::**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29వ తేదీ శనివారం సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక శంకర మఠం సమీపంలోని రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయ భవనంలో ఈ సమావేశం జరగనుంది. పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభం కానుంది. గత సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విపత్తు నిర్వహణ చర్యలు, మరియు రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలు, ఆదాయ వ్యయాల నివేదికలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నారు. పల్నాడు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్లు, పాట్రన్లు, వైస్ పాట్రన్లు, యూత్ రెడ్ క్రాస్ ప్రతినిధులు మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ పాలకవర్గం కోరింది. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు సభ్యులు తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని జిల్లా ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరి రావు, వైస్ ఛైర్మన్ కె.ఎం.ఎన్.వి. శ్రీనివాస గుప్త, ట్రెజరర్ డాక్టర్ ఎన్.రాం ప్రసాద్ రెడ్డి మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు సంయుక్తంగా విడుదల చేశారు. సమావేశం ముగిసిన అనంతరం విచ్చేసిన సభ్యులందరికీ రాత్రి భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



## వేమూరు నియోజకవర్గానికి రూ.7.77 లక్షల CMRF వైద్య సహాయం





**వేమూరు ఆగస్టు 25 (మనసులో మాట )::**
ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF LOC) ద్వారా వేమూరు నియోజకవర్గానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.7,77,260 విలువైన వైద్య సహాయం మంజూరైంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. పరిశీలించిన అనంతరం ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్ (LOC) రూపంలో ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

**మంజూరైన వైద్య సహాయం వివరాలు**

మోదుకూరు, చుండూరు మండలం: శ్రీ ముళ్లపూడి గౌతమ్ (చైల్డ్) - రూ.2,51,305

తాడిగిరిపాడు, కొల్లూరు మండలం: శ్రీ కనపర్తి మోహన్ రావు - రూ.1,01,030

జంపని, వేమూరు మండలం: శ్రీ కొల్లిపర వెంకటేశ్వరరావు - రూ.1,22,941

ప్యాపర్రు, అమృతలూరు మండలం: శ్రీ లిగినేని మోహన్ రావు - రూ.2,51,460

చుండూరు గ్రామం, చుండూరు మండలం: శ్రీమతి కోట సూర్యవతి - రూ.50,524

**మొత్తం: రూ.7,77,260**

మంజూరైన LOC పత్రాలను ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద బాబు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు CMRF ఎంతో భరోసాగా నిలుస్తోందని తెలిపారు. వేమూరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, అవసరమైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. CMRF ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే శ్రీ నక్కా ఆనంద బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోధనా నైపుణ్యాలతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలి



**వినుకొండ --ఆగష్టు 25, (మనసులో మాట )**
నూజెండ్ల మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న 'జ్ఞానజ్యోతి' రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ముగిసింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ముగింపు వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న బోధనా నైపుణ్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాధ్యతగా పునాది వేయాలని పాల్గొన్న వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ శిక్షణా శిబిరంలో మండలంలోని ఉపాధ్యాయులు ఘంటా నాగేశ్వరరావు, అజయ్ కుమార్, సుజాత మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు ఇన్నాశమ్మ, శివ నాగలక్ష్మిలు రీసోర్స్ పర్సన్స్ (RPs) గా వ్యవహరించి, పలు విద్యా విషయాలపై అవగాహన కల్పించారు. ఈ ముగింపు కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లాలంటే భయమేస్తుంది ? ఎదురుగా స్మశానం

- స్మశానవాటిక చుట్టూ ప్రహరీ లేక విద్యార్థుల భయం
- పాఠశాలకు వెళ్లేందుకు జంకుతున్న చిన్నారులు
- పిల్లలను స్కూలుకు పంపేందుకు తల్లిదండ్రుల ఆందోళన
- విద్యార్థుల భద్రతపై అధికారుల నిర్లక్ష్యం వద్దు
- వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని గిరిజన తల్లిదండ్రుల డిమాండ్
- పిల్లల భద్రతపై అధికారుల దృష్టి సారించాలని గిరిజన తల్లిదండ్రుల విజ్ఞప్తి








**వేటపాలెం ఆగస్టు 25 మనసులో మాట**
వేటపాలెం: మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధి జగన్నాథపురం సచివాలయం-2 పరిధిలోని సర్వే నంబర్ 424 వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న స్మశానవాటిక విద్యార్థులకు భయాందోళన కలిగిస్తోంది. స్మశానవాటిక చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పాఠశాలకు రాకపోకలు సాగించే చిన్నారులు భయపడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లే సమయంలో స్మశానవాటిక వైపు నుంచి ఒంటరిగా వెళ్లేందుకు చిన్నారులు జంకుతున్నారని, కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించేందుకు కూడా వెనుకాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో విద్యార్థుల హాజరుపై కూడా ప్రభావం పడుతోందని పేర్కొంటున్నారు. "మా పిల్లలను చదివించాలనే ఉద్దేశంతో గిరిజన పాఠశాలకు పంపిస్తున్నాం. కానీ వారు ఒంటరిగా పాఠశాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే స్పందించాలి" అని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్మశానవాటిక చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని, పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు.
- రూ.60 లక్షలతో జి.కొండూరు–కొత్తూరు రహదారి అభివృద్ధి.
- 900 మీటర్ల మేర నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.





**ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, ఆగస్టు 25 ( మనసులో మాట ):**
రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మైలవరం నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గారు తెలిపారు. జి.కొండూరు నుంచి కొత్తూరు వరకు 900 మీటర్ల పొడవునా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల బలోపేత ప్రాజెక్ట్ నుంచి మంజూరైన రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన రహదారి నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జి.కొండూరు-కొత్తూరు మార్గంలో రహదారి నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. త్వరలోనే జి .కొండూరు స్మశానవాటికకు వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. ప్రజల రోజువారీ అవసరాలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ సమయంలో బళ్ళారి తెలుగువారు చూపిన ధైర్యాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటా

- ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా వారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం
- దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా దక్షిణ భారతదేశాన్ని నంబర్-1గా నిలబెట్టాలి
- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారికి అద్భుతమైన అవకాశాలు.. రాష్ట్రానికి తిరిగి రండి!
- బళ్ళారిలోని తెలుగు ప్రజలకు మంత్రి నారా లోకేష్ పిలుపు





**బళ్ళారి, కర్ణాటక ఆగస్టు25 (మనసులో మాట):-**
బళ్ళారి మండలం కుడితినిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు స్థానిక తెలుగు ప్రజానీకం, యువత, టీడీపీ అభిమానులు ఘనస్వాగతం పలికారు. స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రిని సత్కరించి, పెద్దఎత్తున బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...

**ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం**
"దశాబ్దాల క్రితం ఉపాధి కోసం బళ్ళారికి వచ్చి స్థిరపడినా... మీ హృదయంలో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎప్పటికీ పదిలమే. ఇక్కడ ఆర్థికంగా ఎదుగుతున్నప్పటికీ, మీ మనసంతా నిరంతరం మన రాష్ట్ర శ్రేయస్సు పైనే ఉంటుంది. నాడు ఆత్మ గౌరవ నినాదంతో, తెలుగుజాతి ఐక్యత, ఉన్నతి కోసం నందమూరి తారకరామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం. ఆనాడు ఉత్తరాఖండ్ విపత్తులో చిక్కుకున్న మన వారిని కాపాడేందుకు స్వయంగా చంద్రబాబు గారే రెస్క్యూ బృందంతో వెళ్లారు. 'మీరు తెలుగు వారైతే ధైర్యంగా విమానం ఎక్కండి... మిమ్మల్ని సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత నాది' అని భరోసానిచ్చి వారిని కాపాడిన ఘనత ఆయనది. అన్ని రంగాల్లోనూ తెలుగువారు నంబర్1గా నిలవాలన్నదే మన అందరి లక్ష్యం. బళ్ళారిలో నివసిస్తూ కూడా ఐక్యతతో మెలుగుతూ, ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్న మీ కృషి అభినందనీయం" అని అన్నారు.

**బళ్ళారి గడ్డపై మీ పోరాటం మాకు కొండంత అండనిచ్చింది**
"2023 సెప్టెంబర్ 9న ఏ తప్పూ చేయని మన నాయకుడు చంద్రబాబు గారిని అరెస్ట్ చేసినప్పుడు మా కుటుంబం ఎంతో వేదనకు, ఆందోళనకు గురైంది. అలాంటి క్లిష్టమైన సమయంలో మా కుటుంబానికి కొండంత అభయంగా నిలిచింది మీరే. భయానక వాతావరణం నెలకొన్న ఆ రోజుల్లో, ధైర్యంగా బయటకు వచ్చి బళ్ళారి గడ్డపై మీరు చేసిన ధర్నా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరిలో కొత్త స్ఫూర్తిని నింపింది. మీరు అందించిన ఆ ధైర్యాన్ని మేము ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటాం. మిమ్మల్ని జీవితాంతం గుర్తుపెట్టుకుని, మీకు అండగా నిలబడే బాధ్యత నాది. ఆంధ్ర రాష్ట్రానికి రండి, మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. తెలుగువారందరూ ఎక్కడున్నా ఐక్యంగా ఉండాలనేదే మా ఆశయం" అని అన్నారు.

**దక్షిణ భారత అభివృద్ధికి కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ కలిసి ముందడుగు వేయాలి**
"కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎప్పటినుంచో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్నాయి. నాడు కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం.కృష్ణ గారు, అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీతత్వమే నేడు బెంగళూరు, హైదరాబాద్ నగరాలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. అదే స్ఫూర్తితో మనం మళ్లీ ముందడుగు వేయాలి. ఇటీవల దక్షిణ భారత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ గారు "దక్షిణ భారతదేశమంతా ఒక్కటై కలిసికట్టుగా అభివృద్ధి సాధించాలి" అని పిలుపునిచ్చారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా మన రాష్ట్రాల మధ్య విభేదాలను పక్కనపెట్టి, దక్షిణ భారతదేశంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయాలని ఆకాంక్షించారు. చివరి ఎకరా వరకు సాగునీటిని అందిస్తేనే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని నొక్కి చెప్పారు. దీనికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారు సైతం స్పందిస్తూ, ఉత్తర భారతదేశంలో మాదిరిగానే దక్షిణాన కూడా నదుల అనుసంధానానికి సహకరిస్తామని స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ దేశంలోనే నెంబర్1గా నిలబెట్టాలంటే మనమందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.

**బళ్ళారి తెలుగు ప్రజల సేవాభావం, ఎన్టీఆర్‌పై అభిమానం అభినందనీయం**
"బళ్ళారిలో మీ సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేసి, ఎంతోమంది పేదల ఆకలి తీర్చడం ప్రశంసనీయం. ఇక్కడి స్థానిక ప్రభుత్వంతో పోరాడి, ఎన్టీఆర్ గారి పేరుమీద 'ఎన్టీఆర్ సర్కిల్' ఏర్పాటుకు జీవో సాధించడం చూస్తుంటే ఆయనపై మీకు ఉన్న అభిమానం, గౌరవం స్పష్టమవుతున్నాయి. తెలుగుజాతి ఆత్మగౌరవానికి, ప్రగతికి ప్రతీక మన నందమూరి తారక రామారావు గారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా ఆయనకు ఘన నివాళిగా విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటారు. త్వరలోనే ఇక్కడ కూడా ఎన్టీఆర్ గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే మీ సంకల్పానికి నా పూర్తి మద్దతు ఉంటుంది. తెలుగువారు ఎక్కడున్నా వారికి అండగా నిలవడమే మా బాధ్యత. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీకు ఎంతో ఆప్తుడైన పయ్యావుల కేశవ్ గారు ఆర్థిక మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆయన మీకు నిరంతరం అందుబాటులో ఉంటారు. మీరు కూడా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాను. మీ అభివృద్ధికి, సంక్షేమానికి మేము ఎల్లవేళలా అండగా ఉంటాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, బళ్ళారి టీడీపీ నాయకులు రాము, అనూప్ కుమార్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి



**వినుకొండ -ఆగస్టు 25, (మనసులో మాట )**
గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్యం కోసం పాటుపడే పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నూజెండ్ల మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి సూచించారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నూజెండ్లలో గ్రీన్ అంబాసిడర్ల ఆరోగ్య శిబిరం మరియు వెల్ బీయింగ్ కార్యక్రమం నిర్వహించారు. అసిస్ట్ ఎస్ డబ్ల్యూ ఎం కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడం జయరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన గ్రామీణ ప్రాంతాలు దేశ పటిష్టతకు ఉపయోగపడతాయని అన్నారు.
కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి,షెడ్డు దగ్గరికి తీసుకెళ్లి, తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మి తయారు చేయాలని సూచించారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (PMSBY) గురించి అవగాహన కల్పించారు. సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియం చెల్లించడం ద్వారా రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY) పథకం ద్వారా. సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా పొందవచ్చని, 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు వారు ఈ పథకానికి అర్హులని వివరించారు.అనంతరం గ్రీన్ అంబాసిడర్ల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో సావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) వైద్య సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు.

## అమ్మవారి మంగళసూత్రం పూజారులు తీయలేదు



**పెదకాకాని, ఆగస్టు 25. మనసులో మాట:**
పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారి మంగళ సూత్రం కనపడకుండా పోయిన మాట వాస్తవమేనని, మంగళ సూత్రం పూజారులు తీయలేదని ప్రధాన పూజారులు మంగళవారం ఉదయం దేవస్థానం ఆఫీసులో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారులు మాట్లాడుతూ అమ్మవారికి చేసిన అలంకరణను తీసివేసే క్రమంలో పూలదండల్లోనూ, పూలల్లోనూ పడిపోయి ఉండవచ్చునని తెలిపారు. 40 సంవత్సరాల నుంచి ఎన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు. ఆలయ ఎక్స్ అఫీషియో సభ్యులు ధన మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మా పూర్వీకుల నుంచి ఈ ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్నామని ఎప్పుడు కూడా ఈ ఆలయంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు. ఈ విషయంపై దేవస్థానం అధికారులు పోలీస్ కేసు నమోదు చేశారని. పోలీస్ అధికారులు సీసీ టీవీ పుటేజిల్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. కొంతమంది రాజకీయ లబ్ది కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను, గుడి ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా దేవస్థానంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాద్, స్థానాచార్యులు పుత్తూరి సాంబశివరావు, ఉప ప్రధాన అర్చకులు చదలవాడ జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA


# శాస్త్రీయ పద్ధతులతో లాభసాటిగా వ్యవసాయం




- ఎన్నెన్నో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**మైలవరం, ఆగస్టు 25 ( మనసులో మాట ):**
రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.
రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా-2026 మంగళవారం మైలవరంలోని ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొని రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.

**రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి**
కిసాన్ మేళాలో రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు, దిగుబడుల పెంపు, తెగుళ్ల నివారణ, ఆధునిక సాగు పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. రైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా, వాటికి అనుసరించాల్సిన పరిష్కార మార్గాలను నిపుణులు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. వివిధ పంటల సాగు విధానాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పద్ధతులు, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రదర్శన ద్వారా వివరించారు.

**ఎన్నెన్నో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సూచనలు అందించడంలో కిసాన్ మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎన్నెన్నో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. బిందు సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులను వినియోగించుకోవాలని కోరారు. ఆగస్టు నెలలో ఇప్పటివరకు సాధారణ స్థాయిలో కేవలం 60 శాతం మేర వర్షపాతం నమోదైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్షాలు కురిసినప్పటికీ ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో భూమిలోని తేమ శాతం త్వరగా తగ్గిపోతుందని తెలిపారు. అందువల్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పంటలు సాగు చేయాలని సూచించారు.భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి రాష్ట్రానికి రావాల్సిన నీటిని ఎగువ రాష్ట్రం వాటా ప్రకారం విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

**తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం**
అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు, సహజ వ్యవసాయ పద్ధతులను అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని కోరారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన, ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బి.పీ. మండల్



**మంగళగిరి ఆగస్టు 25 (మనసులో మాట )::**
అనాదిగా సామాజిక అన్యాయానికి గురై, అన్ని రంగాల్లో వెనుకబడిన ఓబీసీల జీవితాల్లో వెలుగులు నింపిన బడుగుల ఆరాధ్య దైవం బిందేశ్వరి ప్రసాద్ (బి.పీ.) మండల్ అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. ఆగస్టు 25న బి.పీ. మండల్ జయంతి సందర్భంగా మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీసీ నాయకులు పూలమాలలు వేసి, స్వీట్లు పంచుకుని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడారు. బీహార్‌లోని మధేపురాకు చెందిన బి.పీ. మండల్ యాదవ కుటుంబంలో జన్మించారని, సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కేసన తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా, పార్లమెంటేరియన్‌గా, రెండో వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌గా ఆయన సేవలందించారని పేర్కొన్నారు.మండల్ కమిషన్ చైర్మన్‌గా దేశవ్యాప్తంగా పర్యటించి ఓబీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను అధ్యయనం చేసి 42 ప్రధాన సిఫారసులతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని తెలిపారు. దేశ జనాభాలో ఓబీసీలు 52 శాతం ఉన్నారని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన సిఫారసు చారిత్రాత్మకమైందన్నారు. ఆ సిఫారసుల అమలుతో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఓబీసీ యువతకు ప్రయోజనం కలిగిందని చెప్పారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ఓబీసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మండల్ కమిషన్ చేసిన మిగిలిన సిఫారసులను కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బి.పీ. మండల్ పలుమార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన మంత్రివర్గంలో ఓబీసీలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. మండల్ కమిషన్ నివేదికను కొంతకాలం అమలు చేయకుండా ఉంచారని, అనంతరం ప్రధానమంత్రి వీ.పీ. సింగ్ హయాంలో మండల్ సిఫారసుల్లోని 27 శాతం రిజర్వేషన్‌ను అమలు చేశారని క్రాంతి కుమార్ తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. జనాభాలో సగభాగంగా ఉన్న ఓబీసీలతో పాటు ఓబీసీ మహిళలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బి.పీ. మండల్ సిఫారసు చేశారని ఆయన తెలిపారు. ఆ స్ఫూర్తితోనే గత మూడు దశాబ్దాలుగా చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించేలా చట్ట సవరణ చేయాలని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ.. బి.పీ. మండల్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, లక్ష్యాల స్ఫూర్తితో ఓబీసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు బీసీ సమాజం మొత్తం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేక వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, దానా గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొని బి.పీ. మండల్‌కు ఘన నివాళులర్పించారు.

# 'డ్రగ్స్ వద్దు బిడ్డ'.. యువతకు అవగాహన కల్పించే యాడ్ ఫిలిం

**గుంటూరు ఆగస్టు 25 ( మనసులో మాట ):**
యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలనే సందేశంతో రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలిం ప్రివ్యూ కార్యక్రమం గుంటూరులో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు.

**డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలి: ఎస్పీ వకుల్ జిందాల్**
డైరెక్టర్ దిలీప్ రాజా సహకారంతో 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలింను రూపొందించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గత 10 నెలల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ విక్రయించే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపించినట్లు చెప్పారు. డ్రగ్స్‌ను అరికట్టడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. పిల్లల ప్రవర్తన, అలవాట్లను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని కోరారు. కేవలం రెండు నిమిషాల వ్యవధిలో ఈ యాడ్ ఫిలింను రూపొందించినట్లు తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు





యాడ్ ఫిలింను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎస్పీ కోరారు.

**డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి: భాష్యం రామకృష్ణ**
యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్పీ వకుల్ జిందాల్ రూపొందించిన ఈ యాడ్ ఫిలిం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ అన్నారు.సమాజంలో డ్రగ్స్ ప్రభావం పిల్లలపై తీవ్రంగా ఉంటుందని పేర్కొంటూ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని కోరారు. ఒక్కసారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆ వ్యసనం జీవితాన్ని ఛిద్రం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**సమాజ హితం కోసమే యాడ్ ఫిలిం: దిలీప్ రాజా**
డైరెక్టర్ దిలీప్ రాజా మాట్లాడుతూ తాను ఇప్పటివరకు ఎన్నో సినిమాలు రూపొందించానని, వాటిలో కొన్ని వాణిజ్యపరమైన ఉద్దేశాలతో తెరకెక్కించినవేనని తెలిపారు. అయితే 'డ్రగ్స్ వద్దు బిడ్డ' యాడ్ ఫిలింను మాత్రం సమాజ హితం కోసం రూపొందించినట్లు చెప్పారు. ఈ యాడ్ ఫిలిం కనీసం లక్ష మంది పిల్లలు, వారి తల్లిదండ్రులకు చేరితే తమ ప్రయత్నం విజయవంతమైనట్లేనని అన్నారు. యాడ్ ఫిలిం రూపకల్పనకు సహకరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు దిలీప్ రాజా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గుడివాడలో టీడీపీ డోర్ టు డోర్‌కు మరింత వేగం పెంచాలి: ఎమ్మెల్యే రాము



**గుడివాడ, ఆగస్టు 25 (మనసులో మాట):** గుడివాడ పట్టణంలో చేపట్టిన టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పార్టీ వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల కు సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పట్టణ టీడీపీ వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్‌ల వారీగా జరుగుతున్న డోర్ టు డోర్ కార్యక్రమం, సర్వే నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఏ ప్రాంతాల్లో కార్యక్రమం పూర్తయింది, ఎక్కడ వేగం పెంచాల్సి ఉంది, ప్రజల నుంచి ఎలాంటి సమస్యలు వస్తున్నాయనే అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడివాడలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ఏ సమస్య ఉన్నా నాయకులు, కార్యకర్తలు నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. గుడివాడ అభివృద్ధే అందరి లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**"మన పనితీరు అధిష్టానం దృష్టిలో పడింది"**

గుడివాడలో జరుగుతున్న అభివృద్ధి, పార్టీ నాయకుల మధ్య ఉన్న ఐక్యతను మంత్రులు సైతం అభినందిస్తున్నారని ఎమ్మెల్యే రాము తెలిపారు. తమ పనితీరు అధిష్టానం దృష్టిలో పడిందని పేర్కొన్నారు. దీంతో సమావేశంలో పాల్గొన్న నాయకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

**టిడ్కో కాలనీపై ప్రత్యేక దృష్టి**

టిడ్కో కాలనీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాలనీ ప్రజల అవసరాలకు అనుగుణంగా పీహెచ్‌సీ, అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ అంశాలపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పనులు కార్యరూపం దాల్చుతాయని తెలిపారు. కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రచారం కోసం కాకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే తన లక్ష్యమని రాము అన్నారు.

**రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు**

గుడివాడలో రోడ్లు, స్ట్రీట్ లైట్లు, పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు కానున్నాయని చెప్పారు. మెయిన్ రోడ్డును ఎండ్ టు ఎండ్ అభివృద్ధి చేయడంతో పాటు పట్టణవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**సెప్టెంబర్ 4లోగా డోర్ టు డోర్ పూర్తి చేయాలి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఐక్యతతో పనిచేయాలని రాము పిలుపునిచ్చారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 4వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 5 నుంచి వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఆయా ప్రాంతాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను కూటమి నాయకులకు వివరించనున్నట్లు తెలిపారు. విలీన గ్రామాలతో సంబంధం లేకుండా గుడివాడకు 48 వార్డులతో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ, ఇప్పటి నుంచే ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని రాము తెలిపారు. గుడివాడ అభివృద్ధి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు నిర్వహించే స్థాయికి పట్టణాన్ని తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

**"ప్రతి ఇంటికీ వెళ్లాలి"**

ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం వేగంగా సాగుతున్నప్పటికీ గుడివాడ పట్టణంలోని కొన్ని వార్డుల్లో కొంత మందకొడిగా కొనసాగుతోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవడం ద్వారా వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించవచ్చన్నారు. కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**టీడీపీ కార్యక్రమాలకు జనసేన పూర్తి సహకారం**

జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య సమన్వయంతోనే స్థానికంగా మరింత బలమైన ఫలితాలు సాధించగలమన్నారు. టీడీపీ నిర్వహించే కార్యక్రమాలకు జనసేన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని, ఎమ్మెల్యే రాము నాయకత్వంలో కూటమి పార్టీలన్నీ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పండ్రాజు సాంబయ్య తదితరులు సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో గుడివాడ టీడీపీ ప్రధాన కార్యదర్శి బొంబాయి శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్‌రావు, శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్, క్లస్టర్ ఇన్‌చార్జులు పంచుమర్తి శ్రీనివాసరావు, సయ్యద్ జబీన్, మాదాల సురేష్, వార్డు కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాపట్లలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




- **ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల అందజేత**

**బాపట్ల ఆగష్టు 25 (మనసులోమాట ):** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) అండగా నిలిచింది. బాపట్ల నియోజకవర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనుకోకుండా ఎదురయ్యే అనారోగ్య సమస్యలు ఆర్థికంగా భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు.

**పేదల వైద్యానికి ప్రభుత్వం అండ**

ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులతో బాధపడే కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా వారికి భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు CMRF ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

**బాధిత కుటుంబాలకు భరోసాగా CMRF**

బాపట్ల నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన వైద్య సహాయం అవసరమైన కేసులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు చేతికందడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య చికిత్స సమయంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహన సదస్సు

**వినుకొండ-- ఆగస్టు 25, (మనసులో మాట)** గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల తో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం వినుకొండ మండలం ఏనుగుపాలెం గ్రామం మరియు శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం నందు నందు 'మధ్యవర్తిత్వం'పై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు.. గుంటూరు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సదస్సులో న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో తక్కువ కేసులు నమోదైన గ్రామాలలో మొదటగా ఏనుగుపాలెం గ్రామం ఎంపికిందని ఈ గ్రామంలో కేవలం ఒక కేసు మాత్రం నమోదయిందని తెలియజేశారు. అలాగే కారుమంచి లో తక్కువగా 2 కేసులు మాత్రమే నమోదు అయినవి తెలియజేశారు. మధ్యవర్తిత్వం యొక్క ఉపయోగాలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. పల్లెటూర్లో అందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని తగాదాలు జోలికి గొడవల జోలికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలకు కోర్టుల చుట్టూ మరియు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి




తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోరాదని తెలిపారు. పల్లెటూరులో సహజంగా చిన్నచిన్న తగాదాలు,పొలం గట్ల తగాదాలు, భార్యాభర్తల తగాదాలు, ఇతర తగలైనా సామరస్యంతో పరిష్కరించుకోవాలని వారు



తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, సెక్రటరీ మారెళ్ళ సీతారామాంజనేయులు, ట్రెజరర్ డి నాగరాజు, ఏ మహేశ్వర్ రెడ్డి, పివి రమణారెడ్డి, ఎస్సై నరేష్ కుమార్ , ఏఎస్ఐ లక్ష్మి,పారా లీగల్ వాలంటీర్లు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావాలి



**చిలకలూరిపేట రూరల్ ఆగస్టు 25 (మనసులో మాట)**

పసుమర్రు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (దిశ) ఆదేశాల మేరకు, లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పసుమర్రు గ్రామంలోని శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఐఈసీ క్యాంపెయిన్ 2026' నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పనిచేస్తున్న ఐసీడీఎస్ సిబ్బందికి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, జోనల్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, క్లస్టర్ లింక్ వర్కర్ ఎం. మెర్సీ ఫ్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సహాయం



**వినుకొండ -ఆగస్టు 25 (మనసులో మాట)**

వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాలయంలో బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన వంకర బోయిన సాంబయ్య కుటుంబానికి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం అందించారు. మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదం లో సాంబయ్య ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెంటనే స్పందించి విచారం వ్యక్తం చేశారు . ఆయన ఆదేశాల మేరకు ఫౌండేషన్ మేనేజర్ ఫణి బాధిత కుటుంబానికి వంట సామాన్లు, బియ్యం బస్తా, బట్టలు మరియు దుప్పట్లను పంపిణీ చేశారు. AMC చైర్మన్ గోవింద నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ వలి తదితరు పాల్గొన్నారు.

# 'ఈపంట నమోదు, ఫార్మర్ ఐడీ తప్పనిసరి': ఎం ఏ ఓ దేవదాస్



**NKL 1, 25 ఆగస్ట్ 2026, మనసులో మాట**

నకరికల్లు మండలం, చీమలమర్రి గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో నకరికల్లు మండల వ్యవసాయ అధికారి కే. దేవదాస్ పాల్గొని రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్ 2026లో సాగు చేస్తున్న అన్ని రకాల పంటల వివరాలను రైతులందరూ తప్పనిసరిగా 'ఈపంట' నందు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే, వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ఎపిఎఫ్ఆర్ (APFR) పోర్టల్‌లో నమోదు చేసుకుని 'రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య' (ఫార్మర్ ఐడీ) పొందడం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మొబైల్ నంబరును తీసుకుని స్థానిక రైతు సేవా కేంద్రాల (RSK) సిబ్బందిని సంప్రదించి ఈ ఐడీని పొందోచ్చని ఆయన సూచించారు.

# ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్

- బీసీ సంఘాల నాయకులు
- బీపీ మండల్ కు 108వ జయంతి నివాళులు



**సత్తెనపల్లి,ఆగస్టు 25 (మనసులో మాట):**

సత్తెనపల్లి పట్టణంలోని ఎన్జీవో సెంటర్లో మంగళవారం బీసీ సంఘ నాయకులు ప్రత్తిపాటి హరే కృష్ణ ఆధ్వర్యంలో బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని కొనియాడారు. బీపీ మండల్ 40 సూత్రాలు ప్రవేశ పెడితే,1990 సంవత్సరంలో ఆనాడు ప్రధాని వీపీ సింగ్ ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.మిగతా 39 సూత్రాల సాధనకు బీసీలు ఏకమై పోరాటం చేయాలని అన్నారు.భారత ప్రభుత్వం 2001వ సంవత్సరంలో బీపీ మండల్ గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందని గుర్తు చేశారు.1979 నుంచి 1980 వరకు రెండు సంవత్సరాలు వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా అధ్యయనం చేసి రిపోర్టును భారత ప్రభుత్వానికి సమర్పించారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు తొరటి వెంకట్రావు,దూళ్ల వెంకటప్పయ్య,గుంటూరు గోవిందు,షేక్ చిన్న షరీఫ్, చింకా అంకమ్మారావు,కుమ్మరి దస్తగిరి,ఎర్రగొర్ల శ్రీనివాస్, చావల వెంకటేశ్వర్లు, వీరాటం సైదారావు, బూసిరాజు వెంకటేశ్వర్లు, మార్కాపురం వేలాద్రి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి నగర పంచాయతీ చైర్ పర్సన్స్ గా పని చేసింది వీరే..!










**దాచేపల్లి, ఆగస్టు 25 ( మనసులో మాట )**

రాజకీయ చైతన్యానికి మారుపేరైన దాచేపల్లి నగర పంచాయతీ మరోమారు ఎన్నికలకు సిద్ధమవుతోంది. దాచేపల్లి నగర పంచాయతీ 2020లో ఏర్పడింది. వైసీపీ నుంచి తొలి ఛైర్‌పర్సన్‌గా మునగా రమాదేవి పున్నారావు ఎన్నికై రికార్డుల్లోకి ఎక్కారు. అనంతరం ఆమె అనారోగ్యంతో సెలవు పెట్టి కొంతకాలం తర్వాత మృతి చెందారు. ఈ నేపథ్యంలో కొంతకాలం మైనార్టీ వర్గానికి చెందిన షేక్ మస్తాన్ బీ ఇన్‌ఛార్జ్ ఛైర్మన్‌గా పనిచేశారు. అనంతరం కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య గతంలో దాచేపల్లి మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు దాచేపల్లి నగర పంచాయతీలో గతంలో 20 వార్డులు ఉండగా అధికారులు సర్వే జరిపి 28 వార్డులకు పెంచారు. రాజకీయ ఉద్దండు లకు జన్మనిచ్చిన దాచేపల్లి నగర పంచాయతీ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# విద్యార్థులకు భూసార పరీక్ష పై అవగాహన




**పెదకాకాని ఆగస్టు 25. మనసులో మాట:**

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ స్కూల్ పి ఎం శ్రీ మోడల్ స్కూల్ లో సెంట్రల్ ప్రోగ్రామ్ లో భాగంగా స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ స్కీం కింద నేల ఆరోగ్యం మరియు పరిరక్షణ కార్యక్రమం క్రింద మట్టి నమూనాలను తీయుట మరియు ఫలితాలను విశ్లేషించుటపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం,మరియు జిల్లా పరిషత్ స్కూలు సమన్వయంతో నిర్వహించబడినది. జిల్లా పరిషత్ స్కూల్ హెడ్ మాస్టర్,టీచర్స్, ల తో భూసార పరీక్ష కేంద్రం గుంటూరు వ్యవసాయ అధికారిణి యం.ఝాన్సీ వాణి రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్, యం.గంగా దేవి,జిల్లా వనరుల కేంద్రం వ్యసాయ అధికారిణి యం. రాజ వంశీ అధర్వంలో 9 మరియు ఫస్ట్ ఇంటర్ తరగతుల విద్యార్థులకు భూసార పరీక్షల ఆవశ్యకత మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. విద్యార్థులు మట్టి నమూనాలను సేకరించి వాటిని పరీక్ష చేసి భూసార ఫలితాలను మొబైల్ సాయిల్ హెల్త్ కార్డు యాప్ లో పొందుపరచడం జరుగును. భూమిలోని ముఖ్య పోషకాలు అయిన నత్రజని భాస్వరము పొటాషియం యొక్క లభ్య మోతాదు తెలుసుకొని తదనగుణంగా నత్రజని భాస్కరము పొటాష్ ఎరువులను సరైన మోతాదులో వాడుకొని రైతులు అనవసర ఖర్చును తగ్గించుకొనవాలని తెలిపారు.భూసార పరీక్షల వల్ల నేలలోని జింక్, ఇనుము, బోరాను తదితర లోపాలను తెలుసుకొనవచ్చునని తెలిపారు. గుంటూరుభూసార పరీక్ష కేంద్రం ఏవో ఝాన్సీ వాణి మాట్లాడుతూ భూసార పరీక్షలు వల్ల చౌడు నేలలు గుర్తించి వాటిని సరిచేసుకునవచ్చునని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకొనవలసిన బాధ్యత మన అందరిదీ అని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఎం రాజవంశీ మాట్లాడుతూ నేల ఆరోగ్యం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని మన తర్వాత తరాలకి ఆరోగ్యవంతమైన నేలను అందించాలని సూచించారు. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఎం. దుర్గా నాయక్ జిల్లా పరిషత్ టీచర్స్ విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.


# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' (Own Your House Plot) ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక




ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లావాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం (EOW, Ranchi) మరియు అవినీతి నిరోధక శాఖ (ACB, Dhanbad) సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం (Deposit Mobilisation), నమ్మకద్రోహం (Criminal Breach of Trust) వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ (EOW) పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 (OPID Act, 2011) మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి (NCLT) మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (RoC) వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను (Predicate Offences) ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.